హరీశ్‌రావుకు ఆత్మీయ స్వాగతం

హరీశ్‌రావుకు స్వాగతం పలుకుతున్న ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, మే 23: ఖమ్మం నగరంలోని తన నివాసానికి వచ్చిన మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆత్మీయ స్వాగతం పలికారు. శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం హరీశ్‌రావు జిల్లాలో పర్యటించనున్నారు. అందులో భాగంగానే గురువారం రాత్రి నగరంలోని బుర్హాన్‌పురంలోని తన నివాసానికి వచ్చిన హరీశ్‌రావుకు వద్దిరాజు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరమణ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చింతకాని, మే 23 : మండల పరిధిలో చింతకాని, కొదుమూరు, పెద్దగోపతి విద్యుత్‌సబ్‌స్టేషన్ల 11 కేవీ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్‌శాఖ ఏఈ సీహెచ్ వెంకన్న గురువారం తెలిపారు. సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జమలాపురం ఆలయానికి రూ. లక్ష విరాళం

ఎర్రుపాలెం, మే 23: జమలాపురం వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీవారి నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన శ్రీదేవిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, దుర్గాభవానీ దంపతులు రూ. లక్ష గురువారం అందజేశారు.

బావిలో పడి వ్యక్తి మృతి

ముదిగొండ, మే 23: ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన యామాల రాము (40) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గ్రామంలోని ఓ రైతు పొలానికి మట్టిని తరలించే పనికి కుదిరాడు. మట్టిని తరలించే క్రమంలో మధ్యాహ్నం సమయంలో నీటి కోసమని పొలంలోని బావిలోకి దిగాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో జారిపడగా ఈత రాకపోవడంతో మునిగి మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటికి తీసి ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **సయ్యద్ అమీన్,** W/o : **మెహరాజ్, వయస్సు :** 19సం॥లు, వృత్తి : విద్యార్థిని, **నివాసం :** ఇ.నెం.11-10-694/9బి, బురహాన్‌పురం, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని రఘునాథపాలెం మండలం, శివాయిగూడెం గ్రామపంచాయితీ, కోయచలక గ్రామ రెవిన్యూ సర్వే నెం. 160/అ మిం.లే. V.R. Nagar, నందు గల ప్లాటు నెం. 23, **డాక్యుమెంట్ నెం. 733/2023,** విస్తీర్ణము : 183-33 చ॥గ॥ = 153-28 చ॥మీ॥గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** 30 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **పడమర :** 25 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **ఉత్తరం:** ప్లాటు నెం24, **దక్షిణము :** ప్లాటు నెంబరు : 22
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నేడు బీఆర్ఎస్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం

సత్తుపల్లి, మే 23: పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం పట్టణంలోని లక్ష్మీప్రసన్నహాల్ పక్కన గల ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, పల్లా రాజశేఖర్‌రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ హాజరవుతారని తెలిపారు. సమ్మేళనానికి పట్టభద్రులు ప్రతిఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందుబ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **బాణోతు సునీత,**W/o:**రతన్‌సింగ్, వయస్సు :** 36సం॥లు, వృత్తి : గృహిణి, **నివాసం :** కారుకొండరామవరం గ్రామం, కొత్తగూడెం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్ కొణిజర్ల మండల పరిషత్ తనికెళ్ళ గ్రామ వార్డు నెంబరు : 8లో వేరిన ఇ.నెం.8-41 గా గల రెండు (2) గదుల ఆర్‌సిసి గృహము నిర్మాణ వైశాల్యం 311-36 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. 1630/2008** లు సదరు ఆర్‌సిసి గృహమునకు 1136 నెంబరు గల కరంటు సర్వీస కనెక్షన్, గ్రామపంచాయితీ నీటిపంపు, యుక్తముగా గల గృహ సహిత మైయున్న మొత్తం నివేశన స్థల విస్తీర్ణము :300.00 చ॥గ॥. ఇందుకు సరియగు 250-83 చ॥మీ॥ గా గల స్థిరాస్తినకు ఆర్‌సిసి గృహమునకు హద్దులు :**తూర్పు :** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము:** నంద్రాసుదర్శన్ గారి గృహము, **పడమర :** మాచర్ల దాసు గారి గృహము, **ఉత్తరము:** గ్రామపంచాయితీ రోడ్డు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **కోపిల జ్ఞానసుందర** W/o : **అంధోని,వయస్సు :** 46సం॥లు, వృత్తి : వ్యవసాయ కూలీ, **నివాసం :** ఇ.నెం. 1-380, విప్పలమడక గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్ వైరా మండల పరిషత్ విప్పలమడక గ్రామ రెవిన్యూ పరిధి విప్పలమడక గ్రామపంచాయితీ రికార్డుకు చెందిన ఇంటి నెం. 4-29, గృహసహిత నివేశన స్థల విస్తీర్ణము : 327-77 చ॥గ॥ ఇందుకు సరియగు 274-00 చ॥మీ॥ విప్పలమడక గ్రామపంచాయితీ 10వ వార్డులో వేరి యున్నది. ఇంటి నెంబరు : 4-29 అసెస్మెంట్ నెం. 339గా, **డాక్యుమెంట్ నెం. 4175/2022,** నమోదు కాబడి ఉన్న ఆట్టి స్థిరాస్తి ఆర్‌సిసి గృహ నిర్మాణ వైశాల్యం : 300.00 చ॥అ॥, మరియు ఎసిసి నిర్మాణము వైశాల్యం : 360.00 చ॥అ॥ గల్టట్టి గృహము యొక్క వయస్సు : 20సం॥లు, గృహమునకు వార్షిక అద్దె రూ. 15,000/- లు గల అట్టి గృహసహిత నివేశన స్థలము యొక్క హద్దులు : **తూర్పు :**గ్రామపంచాయితీ రోడ్డు,**పడమర:** బూర్గు శ్రీను గారి గృహము, **ఉత్తరం :** కోపిల దానియేలు గారి గృహము, **దక్షిణము :** కోపిల వెంకయ్య గారి గృహము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **శీలం సుధాకర్ రెడ్డి,** S/o : **వెంకటరెడ్డి, వయస్సు :** 30 సం॥లు, **వృత్తి :** ప్రైవేటు ఉద్యోగి, **నివాసం :** ఇ.నెం. 1-146, రఘునాథపాలెం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీస్ పరిధిలోని కల్లూరు మండలం, రఘునాథపాలెం గ్రామ పంచాయితీ, రఘునాథపాలెం రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 10/1/అ మింజుమలె విస్తీర్ణం. 287-66 చ॥గ॥ సమానమగు 240.48 చ॥మీ॥ నివేశన స్థలము మరియు సదరు స్థలములో 1-146 బైపార్ట్ (Asst.No. 146) ఇంటి నెంబరు గల ఆర్.సి.సి. బిల్డింగ్ వైశాల్యం 267.3 చ॥అ॥ మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 706/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర:** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** శీలం మహేష్‌రెడ్డి బైపార్ట్ ఇల్లు (1-146 బైపార్ట్), **దక్షిణం :** నా స్వంత స్థలము & షెడ్డు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **మందలపు నాగలక్ష్మి,** W/o : **మందలపు రామకృష్ణ, వయస్సు :** 52 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 3-31/1, గూడూరు, యర్రసానివారి బంజర, వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, వేంసూరు మండలం, గూడూరు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా, యర్రసాని బంజర గ్రామంలో వున్న సర్వే నెం. 115/ఆ మింజుమలే విస్తీర్ణం. 242 చ॥గ॥, **డాక్యుమెంట్ నెం. 357/2024** గల స్థలమునకు హద్దులు : **తూర్పు:** గిప్పు పరచినవారి ఇల్లు - ఆస్తి కొలత 40 అడుగులు, **దక్షిణం :** కొప్పుల లక్ష్మారెడ్డి గారిభూమి - ఆస్తి కొలత 54.5 అడుగులు, **పడమర :** గిప్పు పొందిన వారి భూమి - ఆస్తి కొలత 40 అడుగులు, **ఉత్తరం :** దారి - ఆస్తి కొలత 54.5 అడుగులు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలుగు క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలి

పెనుబల్లి: మాట్లాడుతున్న సండ్ర

వైరా టౌన్: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కారేపల్లి: మాట్లాడుతున్న గిరిబాబు

కొణిజర్ల : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు పోట్ల శ్రీనివాసరావు

బోనకల్ : మాట్లాడుతున్న కమల్‌రాజు

నమూనా బ్యాలెట్‌ను చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మధిర మున్సిపాలిటీలో ప్రచారం

సత్తుపల్లి టౌన్: మాట్లాడుతున్న శంకర్‌రావు

వేంసూరు : ప్రచారం చేస్తున్న నాయకులు

మధిర, మే 23: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. గురువారం మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు మొండితోక జయాకర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు పల్లపోతుల వెంకటేశ్వరరావు, రాఘవరావు, గద్దల స్వామి తదితరులు పాల్గొన్నారు.

బోనకల్లు, మే 23: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పిలుపునిచ్చారు. మండలంలోని చొప్పకట్లపాలెంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్.ఆర్.గార్డెన్స్ నందు మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమావేశానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు హాజరవుతున్నారని తెలిపారు.

వాకర్స్‌ను కలిసిన జడ్పీ చైర్మన్

మధిర, మే 23: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు కోరారు. పట్టణంలోని వాకర్స్‌ను ఆయన కలిసి ఓట్లు అభ్యర్థించారు.

ఎర్రుపాలెం, మే 23: రాకేష్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. మండల నాయలకు ఆధ్వర్యంలో నమూనా బ్యాలెట్‌ను చూపుతూ మొదటి ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రాకేష్‌రెడ్డి విజయం కోరుతూ ప్రచారం

సత్తుపల్లి టౌన్, మే 23: శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలకు ప్రశ్నించే గొంతుకు పట్టంకడతామని బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని కాకర్లపల్లి, రుద్రాక్షపల్లి, బుగ్గపాడు గ్రామాల్లో పట్టభద్రులను బీఆర్ఎస్ నాయకులు కలిసి శుక్రవారం సత్తుపల్లిలో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కొణిజర్ల, మే 23: పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు పోట్ల శ్రీనివాసరావు కోరారు. గురువారం కొణిజర్లలో బీఆర్ఎస్ నాయకులు, పట్టభద్రులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పెనుబల్లి, మే 23: ప్రశ్నించే గొంతుకు పట్టభద్రులు పట్టంగట్టాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. గురువారం కల్లూరు మండలంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కలిసి విద్యావంతుడు, అనుభవశాలి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై , ప్రజాసమస్యలపై అవగాహన ఉందని, ప్రభుత్వంతో పోరాడి సమస్యలు తీర్చగల నాయకత్వం ఆయనలో ఉందన్నారు.

రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం

పెనుబల్లి మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బీఆర్ఎస్ నాయకులు కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలిపించాలని అభ్యర్థించారు. పట్టభద్రులు ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటును రాకేశ్‌రెడ్డికి ఇవ్వాలని కోరారు.

మేధావులను శాసనమండలికి పంపాలి

కారేపల్లి, మే 23: మేదావులను శాసనమండలికి, బ్లాక్‌మెయిలర్‌ను ఇంటికి పంపాలని ఎమ్మెల్సీ ఎన్నికల వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ గిరిబాబు అన్నారు. గురువారం మండలంలోని కారేపల్లి క్రాస్‌రోడ్‌లో ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టబద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేశ్‌రెడ్డిని పట్టభద్రులు ఓటు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అహంకారానికి, ఆశయానికి మధ్య జరుగుతున్న ఎన్నిక అన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

వైరాటౌన్, మే 23: వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాల్గోవ వార్డులో ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుడల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

వేంసూరు, మే 23: ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోరుతూ మండలంలోని పల్లెవాడ గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు

జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

జీలుగు విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

సత్తుపల్లి, మే 23: రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని జిల్లా వ్యవసాయాధికారిని ఎం విజయనిర్మల అన్నారు. గురువారం కల్లూరు సొసైటీ కార్యాలయంలో ప్రభుత్వం నుంచి రాయితీపై వచ్చిన జీలుగు విత్తనాలను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. రైతులు పంట అవశేషాలు కాల్చవద్దని, అలా కాల్చడం వల్ల భూమిలో మేలు చేసే సూక్ష్మజీవులు నశించిపోయి పర్యావరణానికి హానీ కలుగుతుందన్నారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు డీలర్ల వద్ద నుంచి రసీదు పొందాలన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కారేపల్లి, మే 23: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో గురువారం మండల వ్యవసాయశాఖ అధికారి కే ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎస్సై ఎన్ రాజారామ్ తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లోని రికార్డులను పరిశీలించారు. దుకాణాల్లో నిల్వ ఉన్న సరుకు వివరాలు ప్రతీ రోజు నోటీస్‌బోర్డుపై అందుబాటులో ఉంచాలన్నారు. నాణ్యమైన విత్తనాలను నిర్ణీత ధరలకు అమ్మాలని, ప్రతీ కొనుగోలుదారులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలన్నారు. అనుమతులు లేని విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నిబంధనలు పాటించాలి : ఏడీఏ

కూసుమంచి, మే 23: నిబంధనలకు అనుగుణంగా విత్తన, ఎరువుల క్రయవిక్రయాలు జరగాలని కూసుమంచి డివిజన్ ఏడీఏ విజయచంద్ర అన్నారు. గురువారం కూసుమంచి రైతువేదికలో మండలంలోని విత్తన, ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సులో ఏడీఏ మాట్లాడారు. విత్తన, ఎరువుల చట్టాలకు లోబడి క్రయవిక్రయాలు చేపట్టాలన్నారు. ప్రతి షాపులో విధిగా లైసెన్స్, ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. గ్రామాల్లో అనుమతి లేకుండా క్రయవిక్రయాలు చేపట్టవద్దన్నారు.

నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కూసుమంచి, మే 23: నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్ వాణి అన్నారు. గురువారం మండలంలోని కేశవాపురం గ్రామంలో జరిగిన రైతు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో అపరచిత వ్యక్తులు విత్తనాలు విక్రయిస్తే కొనుగోలు చేయవద్దని, గుడ్డ సంచుల్లో, నకిలీ లేబులతో విత్తనాలు అమ్మినట్లైతే కొనుగోలు చేయవద్దని, వెంటనే అధికారులకు చెప్పాలన్నారు. లైసెన్స్ డీలర్ వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

వేంసూరు, మే 23: రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి పీ రామ్మోహన్ హెచ్చరించారు. గురువారం వేంసూరు రైతువేదికలో మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, ధరలు, విత్తన నిల్వల వివరాలను పట్టిక రాసి షాపు ముందు ప్రదర్శించాలన్నారు. గరిష్ట చిల్లర ధరకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మొద్దని, సొసైటీ కార్యదర్శులు పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై రైతులకు సరఫరా చేయాలని తెలిపారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

ఈ నెల 24న వేంసూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, పల్లెవాడలో వారిచే పచ్చిరొట్ట విత్తనాలు జీలుగులు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి తెలిపారు. 30కిలోల జీలుగు బస్తా ధర రూ.2790 రాయితీతో రూ.1674 రైతు చెల్లించాల్సిన ధర రూ.1116కు అందించడం జరుగుతుందని తెలిపారు.

పచ్చిరొట్ట విత్తనాలతో బహుళ ప్రయోజనాలు

ఖమ్మం రూరల్, మే 23: పచ్చిరొట్ట విత్తనాలతో బహుళ ప్రయోజనాలు ఉంటాయని వ్యవసాయశాఖ కూసుమంచి డివిజన్ సహాయ సంచాలకుడు ఎస్ విజయచంద్ర అన్నారు. గురువారం మండల కేంద్రం